# UNIT II

## आधुनिकसाहित्यविभागः

### १.उन्नतिः

अनुवक्ता: डा.दीविनरसिंहदीक्षितः

मूलकविता: ऊँचाई

कविः 'भारतरत्न' श्री अटलबिहारी वाजपेयीमहोदयः

कविपरिचय :

'संस्कृतिः संस्कृताश्रिता' इति दृढं विश्वसतां गैर्वाणी संसेवमानानां कविपण्डितानां मध्ये विशिष्टं स्थानम् अलङ्करोति तत्रभवान् डा.दीवि नरसिंहदीक्षितमहोदयः । असौ दीक्षितमहोदयस्तावत् १९६२ तमे वर्षे आन्ध्रप्रदेशराज्यस्य गुणटूरुमण्डले पण्डितवंशे लब्धजन्मा, गतत्रिंशद्वर्षेभ्यः गुण्टू रु नगर स्थायां प्रथिताभिधानायां हिन्दू कलाशालायां संस्कृतविभागाधिपतिपदम् अधितिष्ठन् स्वकर्तव्यं विदधाति । तिरुमलतिरुपतिदेवस्थानीयैः सम्पाद्यमानानां ब्रह्मोत्सवादिकार्यक्रमाणां सुव्याख्याता, सांस्कृतिक - आध्यात्मिकांशानां प्रवचने प्रवणः, संस्कृतभाषायां गेय-लघुकथादिप्रक्रियासु सिद्धहस्त: बहुमुखप्रज्ञाशाल च श्रीदीक्षितः पर्यावरणपरिरक्षणतत्परः सन् नैकविधसामाजिको-पयोगिकार्यक्रमाणां निर्वहणे सर्वदा अग्रेसरो विभाति। श्रीमत:

दीक्षितवर्यस्य लेखनीतः विनिर्गतासु रचनासु सागरगीतम्, विश्वनृत्यम्, मणिमाला, मीराबाई, अङ्कितम्, वीथिकोकिलः, वसन्ततिलका इत्यादिरचनाः उल्लेखनीयाः विलसन्ति।

प्रस्तुतपाठ्यांशः

प्रस्तुतः पाठ्यांशः "भारतीभूषणम्' इति काव्यात् संगृहीतः । हिन्दीभाषायाम् अस्याः कवितायाः मूललेखकस्तु भूतपूर्वप्रधानमन्त्री 'भारतरत्न' पुरस्कृतिसत्कृतः श्री अटलबिहारीवाजपेयीमहोदयः । १९९२ तमे वर्षे भारतसर्वकारेण 'पद्मविभूषण' पुरस्कारेण सभाजितः श्रीमान् वाजपेयीमहाभागः । तस्मिन्नवसरे 'ऊँचाई' इति शीर्षिकया कवितेयं विरचिता श्रीवाजपेयीमहाशयेन । एतत्कवितायाः गैर्वाणीरूपं साधितं डा. दीक्षितमहोदयेन । सरलसुबोधिका, वर्तमानयुगगतयुवजनेभ्यः उत्तमसन्देशप्रदायिका च विलसतीयं कविता। औन्नत्य - गाम्भीर्ययोः सूक्ष्मः भेदः अवगन्तव्यः इति,सर्वदा स्नेहसम्भरितगतिरपेक्ष्यत इति, कीदृशी उन्नतिः लोकाय आवश्यकी इति च सन्देशः कविताभागेनानेन समुपदिष्टः।

पाठ्यसारः

कविः जगदीशं प्रार्थयते - प्रभो! तादृशमौन्नत्यं माऽस्तु यतो दूरी भवन्ति मम आत्मीयाः । सदा मे सर्वैः सह स्न्नेहप्रवृत्तिररस्तु । सुन्दरहिमालयपर्वतः समुन्नतशिखरो विभातु । तथापि तत्र तरुलताः चिरं न जीवन्ति । मृतकलेवरावरणेनेव सान्द्रधवलेन तुषारेण किं प्रयोजनम्? तत्र तृणं न रोहति । उन्नतशिखराग्रात् निरसरन्ती झरी "बत घनीभवामि, अत्र केनापि स्प्रष्टुं न शक्याऽहम्" इति स्वीयमौन्नत्यं निन्दन्ती बिन्दून् मुञ्चन्ती रादिति । तदिदं हिमवन्नगस्य औन्नत्यं पर्वतारोहकानां लक्ष्यभूतं भवतु नाम! किमनया समुन्नत्या? न कोऽपि तत्र वस्तुं शक्नोति।

कस्यापि वैशिष्ट्याय औन्नत्यमेव पर्याप्तं न भवति । विस्तृतिरपि साध्या भवति। अन्धकारसदृशम्औ न्नत्यं माऽस्तु! सदा मे स्नेहप्रवृत्तिरस्तु! स्नेहसुलभमौन्नत्यं मे भवत्विति कविः चकमे ।

पाठ्याशः

माऽस्तु विभो ! तादृश्युन्नतिः
मेऽस्तु स्नेहभर। सद्गतिः

यत्र मदीयानलिंगितुमपि
न तु शक्नोमि विभो ! प्रेम्णा
मा दिश मा दिश तदुन्नतिम् ॥

उन्नतपर्वतशिखराये
तरुरपि चिरं न लगति
ललितलताऽपि न रोहति
तृणं च विरलं भवति।
तत्र हिममेव विभाति सान्द्रं
यद्धवलं मृतकलेवरावरणमिव
शीतलं च निर्मलमौक्तिकमिव

निस्सरन्ती निर्झरिणी नृत्यन्ती
आत्मनि निन्दन्ती स्वीयमौन्नत्यं
रोदिति रोदिति बिन्दून् मुञ्चन्ती
किं तयोन्नत्या ?
यत्र घनीभवति

जलमपि स्पर्शणैव
दर्शनेन च दैन्यं पूरयति ॥

विश्रुता या समुन्नतिः
आखिलजनैरभिनन्द्या
तारीफीलीम
आरोहकवरवनद्या
केतननिकेतनायिता

किं तयोन्नत्या ?
न कोऽपि तत्र वस्तुं शक्नोति
न कोऽपि श्रान्तः पथिक:
क्षणमपि तत्र विश्रमितुं शक्नोति

श्रृणु रे! मे यथार्थवाचम्
नालं कस्याप्युन्नतिरेव
वैशिष्ट्याय प्राबल्याय

एकाकितया शून्ये
उच्चैः स्थानमत्यन्तम्
अरेरावश्यकमपि
न भवति महत्त्वाय ॥

औन्नत्य - गाम्भीर्ययोरन्तरम्
आकाश – पातलयोरिव दूरम् ॥

इदमवश्यं ध्येयं मित्र !
उन्नत्या सह विस्तृतिरपि साध्या
यतो मनुष्यः स्थाणुत्वं विसृजति
स्नेहसुगन्धं वितनोति ॥

न तावदौन्नत्यं भवेद्विभो !
तृणाङ्करा यत्र
न सान्द्रीभवन्ति
कण्टकक्षतमपि यन्न सहते
यत्र च कलिका न विकसति ॥

अन्धकारसदृशमौन्नत्यं माऽस्तु
विविक्ततताबन्धुरशान्तिमाधुरी माऽस्तु ॥

माऽस्तु विभो ! तादृश्युन्नतिः
मेऽस्तु स्नेहभरा सद्‌गतिः ॥

यत्र मदीयानालिंगितुमपि एजी
न तु शक्नोमि विभो ! प्रेम्णा
मा दिश मा दिश तदुन्नतिम् ॥

కవి పరిచయం

సంస్కార మెప్పుడూ సంస్కృతాన్ని ఆశ్రయించి ఉంటుందని నమ్మేవారిలో మొట్టమొదటివారు. డా|| డి. నరసింహ దీక్షితులు. వీరు 1962వ సం||లో గుంటూరులో ఒక పండితవంశంలో జన్మించారు. గత 30 సం||లుగా గుంటూరులోని హిందూ కళాశాలలో సంస్కృత విభాగాధిపతిగా పనిచేస్తూ విశిష్ట సేవలందిస్తున్నారు. సంస్కృత భాషాభ్యుదయానికి ఎంతగానో కృషిచేస్తున్నారు. వీరు తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్వహించే బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో వ్యాఖ్యాతగా, ఆధ్యాత్మిక విషయాలను వివరించే ప్రవచకులుగా, గేయలము కథా రచనలలో సిద్ధహస్తులుగా ప్రసిద్ధిగాంచారు. వీరు రచించిన సాగరగీతమ్, విశ్వనృత్యమ్, మణిమాలా, మీరాబాయీ, అంకితమ్, విధికోకిల, వసంతతిలకా మొదలైన రచనలు వీరి రచనాపాటవాన్ని తెలియజేస్తాయి.

1992 ఏప్రిల్ 24వ తేదీన పద్మవిభూషణ్ పురస్కార ప్రధానోత్సవంలో అటల్ బిహారి వాజ్ పేయి ఆలపించిన ఊంఛాయీ అనే కవితకు ఇది. అనువాదం. ఈ కవిత మానవుని, అతడు చేరుకోవాల్సిన గొప్పదైన

లక్ష్యాన్ని దీనిలో తెలియజేస్తాడు. విజయపు ఔన్నత్యాన్ని పర్వతశిఖరంతో పోలుస్తాడు. ఆకాశమంత ఎత్తుకు ఎదిగి ఒంటరిగా నిలబడిపోవడాన్ని వివరిస్తాడు. దాని గొప్పతనం, దాని మహిమ కవి నిందించడు. కాని గడ్డిపరక, మృదువైన లతలు, ఆఖరకు ముళ్ళచెట్లు కూడా పెరగని ఔన్నత్యమెందుకంటాడు. నలుగురికి దూరమైనప్పుడు ఆ ఎత్తు, ఒంటరితనానికే కారణమౌతుంది కాని సంతోషాన్ని కలిగించదు.

పాఠ్యభాగ సారాంశం

దీనిలో ఔన్నత్యానికి ప్రతీకగా హిమవత్పర్వతాన్ని తీసుకుంటాడు కవి అది చాలా ఎత్తైనది. మంచుతో కప్పబడి తెల్లగా ప్రకాశిస్తూ ఉంటుంది. ఎత్తు ఎదగాలని కోరుకునే ప్రతి ఒక్కరు హిమవత్పర్వతంలా పెరగాలని కోరుకుంటారు, ఆశీర్వదిస్తుంటారు, అభిలషిస్తుంటారు. అందువలన కవి ఈ క్రింది విధంగా పలుకుతున్నాడు. ఓ దేవా ! అటువంటి ఔన్నత్యము నాకు కలుగకుండుగాక. స్నేహముతో నిండిన, ఆత్మీయమైన మంచి మార్గమే నాకు కలిగియుండాలి. ఎక్కడ ప్రేమతో నా వారిని కౌగలించుకోవడానికి కూడా అవకాశం ఉండదో, అటువంటి ఔన్నత్యాన్ని ఓ గవంతుడా ! నాకు అనుగ్రహించనే అనుగ్రహించకు.

ఎత్తైన పర్వత శిఖరము యొక్క పై భాగమునందు చెట్టుకూడా ఎక్కువ కాలము నిలిచియుండదు. సుకుమారమైన లత మొలకెత్తనే మొలకెత్తదు. చివరకు గడ్డి కూడా తక్కువగా ఉంటుంది. మృతకళేబరంపై కప్పిన తెల్లని వస్త్రంలా తెల్లనైనటువంటి, స్వచ్ఛమైన ముత్యంలా (మృత్యువులా) చల్లనైనటువంటి మంచు ఆ పర్వతశిఖరంపై దట్టంగా ప్రకాశిస్తూ ఉంటుంది. నాట్యం చేస్తూ క్రిందకు ప్రవహిస్తున్న మంచు ప్రవాహం తన ఔన్నత్యానికి తనను తాను నిందించుకుంటూ కన్నీటి బిందువులను రాలుస్తున్నది, మాటిమాటికి ఏడుస్తున్నది. ఎక్కడైతే కేవలం స్పర్శమాత్రంతోనే నీరు కూడా ఘనీభవిస్తుందో, చూసినంత మాత్రాన హృదయమంతా 'నేనెంత లోకువో !' అనే దిగులుతో నిండిపోతుందో అటువంటి ఔన్నత్యం ఎందుకు ? ప్రసిద్ధి పొందిన ఆ ఔన్నత్యం (ఎత్తు) జనులందరిచే అభినందింపబడింది. పర్వతారోహకులచే గౌరవింపబడింది.

ఎగిరే పతాకాలకు (జెండాలకు) స్థానమైంది, కాని అక్కడ ఎవరూ నివసించలేరు. అలసట పొందిన బాటసారి ఒక్క క్షణం కూడా అక్కడ విశ్రాంతిని పొందలేడు.. అటువంటి ఔన్నత్యం వలన (ఎత్తు వలన) ప్రయోజనం ఏమున్నది ? ఓయీ ! నేను చెప్పే సత్యమైన

మాటల్ని విను. ఎవరికైన కేవలము ఎత్తు ఒక్కటే శ్రేష్ఠత్వానికి కాని, గొప్పతనానికి కాని కారణం కాదు. ఒంటరిగా శూన్యంలో ఉన్న ఎత్తైన ప్రదేశము, పర్వతం యొక్క చాతకానితనమే కాని అది ఔన్నత్యానికి మాత్రము కారణం కాదు. (పర్వతం ఒంటరిగా ఎత్తైన ప్రదేశంలో శూన్యంలో నిలబడిపోవడం నిస్సహాయత,
ఏమీ చేయలేని పరిస్థితి. అది దానికి తప్పని స్థితి. అందువలన అది అందువలన అది ఔన్నత్యాన్ని కలిగించదు.)
ఔన్నత్యము, గాంభీర్యముల మధ్యనున్న అంతరము (మధ్యభాగము) ఆకాశము, పాతాళముల మధ్యనున్న దూరముతో సమానమైనది. ఓ మిత్రమా ! ఔన్నత్యంతోపాటు విస్తృతిని కూడా (నలుగురితో కలసి ఉండడం కూడా) సాధించాలని గుర్తుంచుకోవాలి. ఎందువలననగా మానవుడు స్థాణురూపాన్ని (శిలారూపాన్ని) వదిలి స్నేహభావాన్ని వ్యాపింపజేయగలడు. ఓ భగవంతుడా ! ఎక్కడైతే దట్టంగా గడ్డిపరకలు కూడా మొలకెత్తవో, ఎక్కడైతే ఎవరూ ముళ్ళ గాయాల బాధను పొందరో, ఎక్కడైతే మొగ్గలుకూడా వికసించవో అటువంటి ఔన్నత్యం నాకు కలుగకుండుగాక. (పర్వతంపై ముళ్ళు చెట్లు కూడా మొలకెత్తడం లేదు. అందువలన ముళ్ళచెట్లైనా

పెరగాలని కవి కోరుకుంటున్నాడు) అంధకారంతో సమానమైన ఔన్నత్యం నాకు కలుగకుండుగాక. ఒంటరితనపు బంధువైన అశాంతి మాధుర్యం నాకు కలుగకుండుగాక. ఓ దేవా ! అటువంటి ఔన్నత్యము నాకు కలుగకుండుగాక. స్నేహముతో నిండిన ఆత్మీయమైన మంచి మార్గమే నాకు కలిగియుండుగాక. ఎక్కడ ప్రేమతో నా వారిని కౌగలించుకోవడానికి కూడా అవకాశం ఉండదో, అటువంటి ఔన్నత్యాన్ని ఓ భగవంతుడా ! నాకు అనుగ్రహించనే అనుగ్రహించకు.

